RNI-TELTEL/2017/72695

5 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :151

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## చంద్రబాబు పర్యటన రక్తసిక్తం

వైసిపి, టిడిపి కార్యకర్తల బాహాబాహీ.. రాళ్ల దాడి..
పోలీస్ వాహనాలకు నిప్పు..టీయర్ గ్యాస్ ప్రయోగం



వివరాలు 2లో..

## ఆప్కాబ్ సేవలు మరింతగా విస్తరిస్తున్నాయి

ఆప్కాబ్ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న జగన్

బ్యాంకు నూతన లోగో, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన సీఎం

సహకార వ్యవస్థను బలోపేతం చేసింది వైఎస్సార్ అని వ్యాఖ్య



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** విజయవాడలోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ (ఆప్కాబ్) వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు. బ్యాంకు నూతన లోగోను, పోస్టల్ స్టాంపును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... సహకార వ్యవస్థను బలోపేతం చేసింది దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఆప్కాబ్ తోనే రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ దగ్గరయిందని...
రైతులకు ఆప్కాబ్ ఇస్తున్న చేయూత

వివరాలు 2లో..

## సినిమా నాకు ఇంధనం..
## మీరు ఆ డిబేట్‌లోకి వెళ్తే ఎలా?

జనసైనికులకు పవన్ కల్యాణ్ క్లాస్



- సినిమా అనే ఇంధనాన్ని రాజకీయాల్లో ప్రజల అభివృద్ధికి వినియోగిస్తున్నానన్న పవన్
- సినిమాను రాజకీయాల్లోకి తీసుకు రావొద్దని విజ్ఞప్తి
- ముందస్తు ఎన్నికలను దృష్టిలో పెట్టుకోవాలని వ్యాఖ్య
- రాజకీయం చేయాలంటే ఈ మూడు లక్షణాలు ఉండాలని సూచన
- టిక్కెట్ కోసం డబ్బులు ఇస్తే మీదే తప్పన్న పవన్

వివరాలు 2లో..



## అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

వచ్చే ఏడాది జనవరి మూడో వారంలో రామజన్మభూమి

ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం పంపనున్న ట్రస్ట్ సభ్యులు

వివిధ రాజకీయ పార్టీల నుండి అతిథులను ఆహ్వానిస్తామని వెల్లడి

వివరాలు 2లో..

## బందిపోట్ల రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా
# ఆ దమ్ముందా..?

ఎన్నికల కుంభకర్ణుడు చంద్రశేఖర రావుకు అసెంబ్లీ అంటే భయమెందుకని ప్రశ్న

అసెంబ్లీ సెషన్స్‌లోను దొరగారు జనాలకు కనిపించరా? అని ఎద్దేవా

అసెంబ్లీ సమావేశాల గడువును పెంచాలని డిమాండ్

ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని నిలదీత

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎన్నికల కుంభకర్ణుడు చంద్రశేఖర రావుకు అసెంబ్లీ అంటే ఎందుకు అంత భయమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ప్రజా సమస్యల మీద చర్చించే దమ్ము లేదా? కేవలం మూడు రోజులు అసెంబ్లీ నిర్వహించి, మీడియాలో మురిపించి తప్పించుకుందామని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు గడీల్లోంచి బయటకు వచ్చిన దొరగారు.. అసెంబ్లీ సెషన్స్‌లోనూ జనాలకు కనిపించడా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల గడువు పొడిగించాలని, కేసీఆర్ రెండు దఫాల మేనిఫెస్టోపై, ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. మీ డబుల్ టర్మ్ కి ఇదే ఆఖరి సెషన్ అన్నారు.కేసీఆర్ దొర నిజంగా తెలంగాణ ప్రజల మేలుకోరే వారే అయితే మీ పాలన మీద మీకు నమ్మకమే ఉంటే, ఈ ఆఖరి సెషన్‌లో అయి నా మేనిఫెస్టో మీద ప్రజలకు సమాధానం చెప్పాలన్నా రు. నియంతలా పాలించడం, దోచుకోవడం తప్ప మీకేం చేతనైందని ధ్వజమెత్తారు. ముమ్మాటికీ మీది బందిపోట్ల రాష్ట్ర సమితి, తాలిబన్ల రాష్ట్ర సమితి అని విమర్శిం చారు. ఎన్నికల సమయంలో బయటకు రావడం కాదని, తొమ్మిదేళ్లలో ఇచ్చిన హామీలపై కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి ఎం దుకివ్వలేదో చెప్పాల న్నారు. ఉచిత ఎరువులు, కేజీ టు పీజీ ఉచిత విద్య, నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీళ్లు ఏమయ్యా యని



వివరాలు 2లో..

## రాహుల్ గాంధీకి
# బిగ్ రిలీఫ్



- మోదీ ఇంటిపేరు కేసులో రాహుల్ గాంధీకి ఊరట.. జైలు శిక్ష
- అమలుపై స్టే విధించిన సుప్రీంకోర్టు!
- 'మోదీ ఇంటి పేరు' వ్యాఖ్యలపై రాహుల్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధించిన సూరత్ కోర్టు
- శిక్ష అమలుపై స్టే విధించాలంటూ సుప్రీంను ఆశ్రయించిన కాంగ్రెస్ నేత
- వాదనలు వినిపించిన అభిషేక్ మను సింఘ్వీ
- రాహుల్‌పై మోపిన నేరం.. సమాజానికి వ్యతిరేకం కాదని వెల్లడి

వివరాలు 2లో..



## విపక్ష కూటమిని గమాండియా అని పిలవాలి

అది 'ఇండియా' కూటమి కాదు.. వారిని ఇలా పిలవండి: కొత్త పేరు చెప్పిన మోదీ

- ఈ పదానికి హిందీలో గర్వం లేదా అహంకారం అని అర్థం
- పాత రికార్డును తొలగించుకోవడానికే ఇండియా అని రీబ్రాండ్ చేసుకున్నారని విమర్శ

వివరాలు 2లో..

## నా కర్తవ్యం అలాగే ఉంటుంది..
## దేశాన్ని రక్షించాలన్నదే నా ఆలోచన

- ఏం జరిగినా నా దారి క్లియర్.. నా పనిపై నాకు స్పష్టత ఉంది: రాహుల్ గాంధీ
- ఏది వచ్చినా తన కర్తవ్యం ఇలాగే ఉంటుందంటూ ట్వీట్
- ఈ రోజు కాకపోయినా రేపైనా నిజం గెలుస్తుందని వ్యాఖ్య
- మద్దతు తెలిపిన, ప్రేమ చూపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేత

వివరాలు 2లో..



ఆర్టీసీ బిల్లును పరిశీలించేందుకు కొంత

## సమయం కావాలి

- ఆర్థిక బిల్లు కావడంతో ముందుగా గవర్నర్ ఆమోదం కోసం వెళ్లిన బిల్లు
- బిల్లు నిన్ననే తన వద్దకు వచ్చిందన్న గవర్నర్
- బిల్లుపై న్యాయ సలహాలు తీసుకుంటానన్న గవర్నర్

వివరాలు 2లో..



## పక్క రాష్ట్రంలోని రజనీకాంత్‌కు అర్థమైంది కానీ ఇక్కడి గజినీలకు అర్థం కాలేదు

పదేళ్లలో వైద్య రంగానికి రూ.73 వేల కోట్లు ఖర్చు చేశామన్న హరీశ్ రావు

వైద్యానికి ఈ ఏడాది రూ.12 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడి

ఏడాదిలో వరంగల్ హెల్త్ సిటీని ప్రారంభిస్తామన్న మంత్రి




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గత పదేళ్ల కాలంలో వైద్య రంగంపై తమ ప్రభుత్వం రూ.73 వేల కోట్లు ఖర్చు చేసిందని మంత్రి హరీశ్ రావు శుక్రవారం శాసన సభలో తెలిపారు. వైద్యానికి ఈ ఏడాది రూ.12 వేల కోట్లు కేటాయించామన్నారు. కానీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రంగానికి రూ.2 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులను దేశం మొత్తం ప్రశంసిస్తుంటే ప్రతిపక్షాలకు మాత్రం కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అందించగలుగుతున్నామని, గతంలో మాదిరిగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు తీవ్రంగా లేవన్నారు. పల్లె ప్రగతి,

వివరాలు 2లో..

# టార్గెట్ బుద్దేల్..!

కోకాపేట భూంతో హెచ్‌ఎండీఏలో కొత్త ఉత్సాహం

- కోకాపేట భూంతో హెచ్‌ఎండీఏలో కొత్త ఉత్సాహం
- అమ్మకానికి జాగా.. కనీస ధర రూ. 20 కోట్లు
- రూ. 3 వేల కోట్లు ఆర్జించడమే సర్కారు లక్ష్యం



వివరాలు 2లో..

# సినిమా నాకు ఇంధనం.. మీరు ఆ డిబేట్‌లోకి వెళ్తే ఎలా?

సినిమా అనేది తనకు అవసరమని, రాజకీయాల్లో ఇదే తనకు ఇంధనమని, ఆ ఇంధనాన్ని తీసుకెళ్లి ప్రజల అభివృద్ధి కోసం వినియోగిస్తున్నానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరి జనసేన కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సినిమాను రాజకీయాల్లోకి తీసుకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అభిమానులు ఇలా చేస్తే పర్వాలేదు.. కానీ పార్టీ సీనియర్ నాయకులు, అధికార ప్రతినిధులు సినిమా డిబేట్‌లోకి వెళ్తే ఎలా? మీరు ఎదగాలి కదా..! ఇదే నా ఫైనల్ రిక్వెస్ట్ అంటూ జనసేన కేడర్‌కు క్లాస్ తీసుకున్నారు.

మన అధికార ప్రతినిధులు ఎవరితో డిబేట్ చేస్తున్నారో.. ఆ స్థాయి పెంచాలని, కానీ అవతలి వారి స్థాయికి దిగజారవద్దని కోరారు. వారు చెప్పిన దానికి సరైన విధంగా సమాధానం చెప్పాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే లీడర్లు అవుతారని, తన చుట్టూ తిరిగితే కాదని హితవు పలికారు. కలిసిన వారినే మళ్లీ మళ్లీ కలవడం తనకు సమయం వృథా అన్నారు.

ఈ మధ్య పరిణామాలు చూస్తుంటే ముందస్తు ఎన్నికలు అన్నట్లుగా కనిపిస్తోందని, దీనిని జనసేన కేడర్ గుర్తు పెట్టుకోవాలన్నారు. పార్టీని స్థాపించడం, నడపడం ఎంతో క్లిష్టమైనదన్నారు. విలువలు కలిగిన వారు, నిబద్ధత కలిగిన వారు రాజకీయాలు చేయాలంటే భయపడే పరిస్థితిని అధికార పార్టీ కల్పిస్తుందని, ఎప్పుడూ ఇది ఉండేదేనని, కానీ వైసీపీ వచ్చాక జగన్ పాలనలో సంపూర్ణ విశ్వరూపం కనిపించిందన్నారు. రాజకీయం చేయాలంటే దోపిడీ చేయాలి.. దౌర్జన్యం చేయాలి.. పిచ్చిగా కారుకూతలు కూయాలి.. క్యారెక్టర్ అసాసినేషన్ చేయాలి.. ఇలా భయానకంగా తయారు చేశారన్నారు. న్యాయమార్గంలో డబ్బులు సంపాదించుకున్నా వారు చెప్పినట్లు వినాలనే విధంగా ఉందన్నారు. వైసీపీ వచ్చాక ఇది ఎక్కువైందన్నారు. తెలంగాణలో జనసేన జెండా లేని ఊరు లేదని, అయినప్పటికీ అక్కడ మనకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కానీ ఏపీలో భిన్నంగా ఉందన్నారు.

**డబ్బులు ఇస్తే మీదే తప్పు**

జనం తమ వెంట నడవాలనుకునే వారికి త్యాగం, బాధ్యత, జవాబుదారితనమనే మూడు లక్షణాలు ఉండాలన్నారు. సీట్ల కోసం ఏ రోజు ఎవరూ డబ్బులు తీసుకోకూడదన్నారు. వచ్చే ఎన్నికల్లోను డబ్బులు తీసుకునే అవకాశం లేదని, కాబట్టి ఎవరూ డబ్బులు ఇవ్వకూడదని, అలా ఇస్తే మాత్రం ఆ తప్పు మీదే అవుతుందన్నారు. నిన్ను పవన్ వద్దకు తీసుకు వెళ్తాం... ఆ పదవి ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకుంటే.. అలాంటి వారిని పక్కన పెట్టాలని సూచించారు. రాజకీయాల్లోకి కొత్త తరాన్ని రానివ్వాలని పవన్ సూచించారు. త్వరలో వారాహి విజయ యాత్ర మూడో విడత విశాఖ నుండి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. తాను రోడ్ల మీదకు వచ్చినప్పుడు తనపై చాలా ఒత్తిడి ఉంటుందని, అడుగు కూడా వేయలేని పరిస్థితి ఉంటుందని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు.

**వాలంటీర్ వ్యవస్థపై...**

తాను వాలంటీర్ వ్యవస్థపై గుడ్డిగా మాట్లాడలేదని, అవగాహన లేకుండా మాట్లాడలేదని, పూర్తిగా అధ్యయనం చేశాక, పైస్థాయి నుండి వచ్చాకే మాట్లాడానని చెప్పారు. అందులో ఎలా తప్పుగా మాట్లాడుతామన్నారు. ఎన్సీఆర్బీ డేటా ప్రకారం కూడా గుడ్డిగా చెబుతామా? అన్నారు.

స్థానిక సమస్యలు ఉంటే స్థానిక నేతలే హ్యాండిల్ చేయాలని, మీకు లీడర్‌షిప్ ఇచ్చానని చెప్పారు. నాయకులను ఓట్లు కొనమని చెప్పడం లేదని, కానీ ఖర్చు మాత్రం చేయాల్సి వస్తుందన్నారు. ఇది తన నేల కాబట్టి ప్రజల కోసం ముందుకు వచ్చానన్నారు. రాజకీయాలు అంటే దోచుకోవడం కాదని, డబ్బు ఖర్చు చేయడం అన్నారు. రాజకీయాల్లో తాను మొహమాట పడదల్చుకోలేదన్నారు. అందుకే తాను వచ్చే పాతిక సంవత్సరాల గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. అలాంటి వారు ఇతర పార్టీలో ఉంటే వారిని ఆహ్వానించేందుకు సిద్ధమన్నారు. మనం పోరాటం చేయాల్సింది జగన్ అనే దుష్టపాలకుడి మీద అన్నారు. కానీ కత్తులు, బల్లాలు తీసుకొని పక్కన ఉన్న వారిని పొడుస్తున్నామన్నారు. మనం పోరాటం చేయాల్సింది వైసీపీ ప్రభుత్వంపై అన్నారు. పదవి ఆశించకుండా నిస్వార్థంగా పని చేసేవారు వేలాది మంది ఉన్నారని, కానీ వారు తనతో ఫోటో దిగడానికి కూడా సమయం లేకుండా వెచ్చిస్తున్నారన్నారు. తన కోసం తెలంగాణ నుండి ఆంధ్రాకు వచ్చి పని చేసిన వారు ఉన్నారన్నారు.

# పక్క రాష్ట్రంలోని రజనీకాంత్‌కు అర్థమైంది కానీ ఇక్కడి గజినీలకు అర్థం కాలేదు

- మొదటి పేజి తరువాయి

పట్టణ ప్రగతి వల్ల పారిశుద్ధ్యం మెరుగుపడినట్లు చెప్పారు. పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానల పేరుతో ప్రాథమిక దశ నుండి వైద్యం అందిస్తున్నామన్నారు. నిమ్స్‌లో పడకలను 5 వేలకు పెంచుతామన్నారు. ఏడాదిలో వరంగల్ హెల్త్ సిటీని ప్రారంభిస్తామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఒక్కటే నిమ్స్ ఉందని గుర్తు చేశారు. హైదరాబాద్ ఎంతగా అభివృద్ధి చెందిందో పక్క రాష్ట్రంలోని నటుడు రజనీకాంత్‌కు అర్థమైందని, కానీ ఇక్కడే ఉన్న గజినీలకు అర్థం కాలేదని మండిపడ్డారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదని ఆరోపించారు. ధాన్యం ఉత్పత్తి, డాక్టర్ల తయారీలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు తమకు బియ్యం ఇవ్వాలని అడుగుతున్నాయన్నారు.

## బందిపోట్ల రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా ఆ దమ్ముందా..?

- మొదటి పేజి తరువాయి


ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమిపై సమాధానం చెప్పాల న్నారు. ఎస్సీలకు కేటాయిస్తామన్న రూ.50వేల కోట్ల నిధులపై చర్చించా లని, జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు, ఎస్సీ వర్గీక రణపై కేసీఆర్ నోరు విప్పాలన్నారు. అమరుల కుటుం బాలకు ఏం మేలు చేశారో చెప్పాలన్నారు. వీటన్నింటికి బంది పోట్ల రాష్ట్ర సమితి అధ్యక్షుడు, ఎన్నికల కుంభ కర్ణుడు చంద్రశేఖరుడికి సమాధానం చెప్పే దమ్ముందా? అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

## ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**తెలంగాణలోని వివిధ అంశాలపై చర్చించినట్లు వెల్లడించిన కోమటిరెడ్డి**

**జాతీయ రహదారి 65పై గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేని ఏర్పాటు చేయాలని కోరిన ఎంపీ**

**రెండు యూనివర్సిటీలపై ఫిర్యాదు చేశానన్న కోమటిరెడ్డి**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధాని నరేంద్ర మోదీని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. తెలంగాణలోని వివిధ అంశాలపై చర్చించినట్లు చెప్పారు. ముఖ్యంగా జాతీయ రహదారి 65పై మల్కాపూర్ నుండి విజయవాడ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేని ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అదే సమయంలో హైదరాబాద్‌లోని గురునానక్, శ్రీనిధి యూనివర్సిటీలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ అంశంపై విచారణ జరిపించాలని కోరానని, ఇందుకు ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారన్నారు. వీటికి యూనివర్సిటీ హోదా లేకపోయినప్పటికీ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. కాగా, తాను ప్రధానిని కలిసిన విషయాన్ని తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లోను పోస్ట్ చేశారు.

# చంద్రబాబు పర్యటన రక్తసిక్తం

**వైసిపి, టిడిపి కార్యకర్తల బాహాబాహీ.. రాళ్ల దాడి..**

**పోలీస్ వాహనాలకు నిప్పు..టియర్ గ్యాస్ ప్రయోగం**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పుంగనూరు %--% టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నమయ్య జిల్లా పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ, వైసీపీ కార్యకర్తల పరస్పర గొడవకు దిగడంతో అంగళ్లు దగ్గర హై టెన్షన్ వాతావరణం నెలకొంది. టీడీపీ బ్యానర్లను వైసీపీ కార్యకర్తలు చింపేయడం, ఆతర్వాత జరిగిన గొడవల్లో టీడీపీ ఎంపీటీసీ దేవేందర్ గాయపడ్డాడు. పోలీసులు సర్దిచెప్పినా రెండు వర్గాలు వినకపోవడంతో ప్రస్తుతం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాళ్లదాడి తర్వాత వాహనాలను ధ్వంసం చేశారు. రెండు పోలీస్ వాహనాలకు నిప్పు పెట్టారు. ఘర్షణను నివారించేందుకు ముందుగా లాఠీ చార్జ్ చేశారు.. అదుపులోకి రాకపోవడంతో భాష్ప వాయువుని ప్రయోగించారు.. అయినప్పటికీ ఇరు వర్గాలు రెచ్చిపోయి దాడులు చేసుకున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంట్రీ మొదలు చంద్రబాబు పర్యటనలో ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉదయం కూడా ఇలాంటి హైటెన్షన్ వాతావరణం కనిపించింది. మొదట పుంగనూరు మీదుగా చంద్రబాబు సోంపల్లి ప్రాజెక్టు సందర్శనకు వెళ్లాల్సి ఉంది. అయితే గో బ్యాక్ చంద్రబాబు నినాదాలతో రోడ్డుపైకి వచ్చారు వైసీపీ కార్యకర్తలు. మొదట మొలకల చెరువు వద్ద భారీగా చేరుకున్న టీడీపీ కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. అదే సమయంలో అక్కడ మోహరించిన వైసీపీ శ్రేణులు చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ శ్రేణులకు పోటీగా టీడీపీ శ్రేణులు మోహరించడంతో ఉద్రిక్తత ఎక్కువైంది. పోలీసులు సర్దిచెప్పినా పరిస్థితులు అదుపులోకి రాలేదు. మరోవైపు పుంగనూరులోనూ ఉద్రిక్తత కొనసాగుతోంది. చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని ప్రకటించింది వైసీపీ. దీంతో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ఇప్పటికే పుంగనూరులో భారీగా మోహరించారు పోలీసులు. ఇక అక్కడి నుంచి బయలు దేరిన చంద్రబాబు పర్యటనకు అంగుళ్ల చేరుకుంది. అక్కడ వైసిపి శ్రేణులు చంద్రబాబు పర్యటనను ముందుకు సాగకుండా అడ్డుకున్నారు.. టిడిపి ఫ్లెక్సీలు, జండాలు పీకివేశారు.. టిడిపి శ్రేణులు వారిని నిలవరించేందుకు ప్రయత్నించడంతో వైసీపీ కార్యకర్తలు రాళ్లదాడికి దిగారు.. వారిని నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారని టీడీపీ అధినేత మండిపడ్డారు. గాయపడిన కార్యకర్తలకు వెంటనే చికిత్స చేయించాలని పార్టీ నాయకులను చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా అంగళ్లులో మంత్రి పెద్దిరెడ్డికి చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. దాక్కోవడం కాదు, దమ్ముంటే రమ్మని పిలిస్తున్నానంటూ సవాల్ విసిరారు.

## నా కర్తవ్యం అలాగే ఉంటుంది.. దేశాన్ని రక్షించాలన్నదే నా ఆలోచన

2019 ఎన్నికల ర్యాలీలో "మోదీ ఇంటిపేరు" వ్యాఖ్యలపై పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి విధించిన శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దాంతో పాటు ఆయన ఎంపీగా పునరుద్ధరిస్తున్నట్టు తీర్పు వెలువరించింది. ఈ ప్రకటనపై కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ ఓ ఆసక్తికర ట్వీట్ తో వచ్చారు. తన కర్తవ్యం అలాగే ఉందని రాసుకువచ్చారు."ఏమైనప్పటికీ, నా కర్తవ్యం అలాగే ఉంటుంది. దేశాన్ని రక్షించాలన్నదే నా ఆలోచన" అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే పార్టీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే కూడా తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సత్యం ఒక్కటే గెలుస్తుందని, ఎట్టకేలకు న్యాయం జరిగిందని, ప్రజాస్వామ్యం నెగ్గిందని చెప్పుకొచ్చారు. రాహుస్ పై బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బట్టబయలైందని, విపక్షాలను లక్ష్యంగా చేసుకుని చేసే దుర్మార్గపు రాజకీయాలను ఇకనైనా ఆపేయాలంటూ ఆయన ట్విట్టర్ ద్వారా హెచ్చరించారు.దీంతో పాటు నిజం మాట్లాడేవారు ఎవరికీ, దేనికీ భయపడరు. జనాల మధ్య తిరిగి వాళ్ల కష్ట సుఖాలు తెలుసుకునే వాడు రాజు కంటే గొప్పవాడవుతాడంటూ కాంగ్రెస్ కూడా వరుస పోస్టులు పెడుతూ.. రాహుల్ గాంధీకి తన మద్దతు ప్రకటిస్తోంది.

## విపక్ష కూటమిని గమాండియా అని పిలవాలి

విపక్ష ఇండియా కూటమిపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. అది 'ఇండియా' కాదు.. 'గమాండియా' అని విమర్శించారు. హిందీలో గమాండియా అంటే గర్వం లేదా అహంకారం అని అర్థం. ఇండియా పేరుపై ఇటీవల మోదీ వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. వారి పాత రికార్డు నుంచి బయటపడేందుకు యూపీఏను ఇండియాగా రీబ్రాండ్ చేసుకున్నారని ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎద్దేవా చేశారు. దేశం మీద ఉన్న భక్తితో వారు ఇండియా అనే పేరు పెట్టుకోలేదని... దేశాన్ని దోచుకోవాలనే లక్ష్యంతో ఆ పేరు పెట్టుకున్నారని దుయ్యబట్టారు. మరోవైపు ఓ ప్రెస్ కాన్ఫరెన్స్ లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ... ఎన్డీయే – ఇండియా మధ్య పోటీ అంటే... మోదీ – ఇండియాకు మధ్య జరిగే పోటీ అని చెప్పారు. ఇండియాకు వ్యతిరేకంగా ఎవరైనా నిలబడితే ఎవరు గెలుస్తారనే విషయం అందరికీ తెలుసని అన్నారు.

## రాహుల్ గాంధీకి బిగ్ రిలీఫ్

'మోదీ ఇంటి పేరు'పై చేసిన వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీం స్టే విధించింది. శుక్రవారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాను నిర్దోషినని, తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై స్టే విధించాలని కోరుతూ సుప్రీంకోర్టును రాహుల్ గాంధీ ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిం చారు. పరువు నష్టం దావా వేసిన ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ అసలు ఇంటిపేరు మోదీ కాదని చెప్పారు. 'మోదీ' పేరును ఆయన తర్వాత పెట్టుకున్నారని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. "రాహుల్ నేరస్థుడు కాదు. ఆయనపై మోపిన నేరం.. సమాజానికి వ్యతిరేకం కాదు. కిడ్నాప్, అత్యాచారం, హత్య కాదు" అని విన్నవించారు.

## ఆప్కాబ్ సేవలు మరింతగా విస్తరిస్తున్నాయి

- మొదటి పేజి తరువాయి

చాలా గొప్పదని కితాబునిచ్చారు. సహకార బ్యాంకులు రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాయని ప్రశంసించారు. చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి ఆప్కాబ్ కృషి చేస్తోందని చెప్పారు. ఆర్బీకేలను ఆప్కాబ్ తో అనుసంధానం చేశామని... ఇప్పుడు ఆర్బీకేల స్థాయిలోనే రుణాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందని జగన్ అన్నారు. ఆర్బీకేలు రైతుల చేతులు పట్టుకుని నడిపిస్తున్నాయని చెప్పారు. దేశ చరిత్రలోనే మన ఆప్కాబ్ కు మంచి గుర్తింపు ఉందని అన్నారు. ఆప్కాబ్ సేవలు మరింతగా విస్తరిస్తున్నాయని.. రోబోయే రోజుల్లో మరిన్ని మార్పులను చూస్తామని చెప్పారు.

## అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి శుభముహూర్తం ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 21, 22, 23 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారికంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం పంపనున్నట్లు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. 'వచ్చే ఏడాది జనవరి మూడో వారంలో రామమందిర ప్రారంభోత్సవం జరగనుంది. జనవరి 21, 22, 23 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని చేయాలని నిర్ణయించ డం జరిగింది. ఈ వేడుకకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తాం. దీనికి ప్రముఖ సాధువులు, ఇతర ప్రముఖులూ హాజరవుతారు' అని రామ్ మందిర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ పీటీఐకి తెలిపారు. ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తామని, వివిధ రాజకీయ పార్టీల నుండి అతిథులను ఆహ్వానిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి వేదిక లేదా బహిరంగ సభ ఉండవన్నారు. ఈ వేడుకకు 136 సనాతన సంప్రదాయాలకు చెందిన 25,000 మంది హిందూ మత పెద్దల్ని ఆహ్వానించాలని ట్రస్ట్ యోచిస్తోందన్నారు. అలాంటి సాధువుల జాబితాను ట్రస్ట్ సిద్ధం చేస్తోందని, త్వరలో వారికి ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్ సంతకంతో ఆహ్వాన పత్రాన్ని పంపించనున్నట్లు చెప్పారు. అయోధ్యలోని పెద్ద మఠాలలో ప్రముఖ సాధువులందరికీ వసతి కల్పించాలని ట్రస్ట్ ప్లాన్ చేసినట్లు చెప్పారు. ఈ 25,000 మంది సాధువులు, 10,000 మంది ప్రత్యేక అతిథులు విడివిడిగా ఉంటారని చెప్పారు. వీరంతా రామజన్మభూమి ప్రాంగణంలోని పవిత్రోత్సవానికి హాజరవుతారన్నారు. కోవిడ్ 19 మార్గదర్శకాల కారణంగా ఆలయానికి భూమి పూజ కార్యక్రమం ఆగస్ట్ 5, 2020న చాలా చిన్నగా జరిగిందన్నారు. రాంలాలా గర్భగుడి ముగింపు దశకు చేరుకుందన్నారు.

## ఆర్టీసీ బిల్లును పరిశీలించేందుకు కొంత సమయం కావాలి

**హైదరాబాద్** :ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ఇటీవల తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆర్థిక బిల్లు కావడంతో దీనిని రాష్ట్ర ప్రభుత్వం ముందుగా గవర్నర్ తమిళిసై ఆమోదం కోసం పంపించింది. అయితే, ఈ బిల్లుకు గవర్నర్ ఇప్పటి వరకు ఆమోదం తెలపలేదు. ఈ అంశంపై గవర్నర్ తమిళిసై స్పందించారు. ఆర్టీసీ బిల్లు నిన్ననే తన వద్దకు వచ్చిందని చెప్పారు. బిల్లును పరిశీలించి న్యాయ సలహాలు తీసుకుంటానని, అందుకు కొంత సమయం కావాలన్నారు. మరోపక్క, తెలంగాణ ప్రభుత్వం ఈ బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశ పెట్టాలని భావించింది.

## టార్గెట్ బుద్వేల్!

**హైదరాబాద్** కోకాపేట భూములకు రికార్డు స్థాయిలో ధరలు రావడం హెచ్ఎండీఏలో కొత్త ఉత్సాహం నింపింది. అదే తరహాలో బుద్వేల్ భూముల అమ్మకానికి నోటిఫికేషన్ జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో మౌలిక వసతులతో అభివృద్ధి చేసిన 100 ఎకరాల స్థలాన్ని హెచ్ఎండీఏ ద్వారా విక్రయించనున్నారు. మొత్తం 14 ప్లాట్లను అమ్మకానికి ఉంచారు. ఒక్కో ప్లాటు విస్తీర్ణం 3.47 ఎకరాల నుంచి 14.33 ఎకరాల వరకు ఉంది. ఎకరాకు రూ.20 కోట్ల కనీస ధరను నిర్ణయించారు. ఆరో తేదీన ప్రీబిడ్ సమావేశం.. ఎనిమిదో తేదీ సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నెల 10న ఈ –వేలం నిర్వహించనున్నట్లు చెప్పారు. వీటి ద్వారా కనీసం రూ.3వేల కోట్ల ఆదాయం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ అంచనా వేస్తోంది.

# తప్పుడు ఆరోపణలు చేసిన ఎవ్వరినీ వదిలిపెట్టను




- నాపై అవాస్తవ ప్రచారం చేసే వైసీపీ నేతలు, సంస్థలపై 8 కేసులు దాఖలు చేశాను
- అజయ్ రెడ్డి, సాక్షిలపై వేసిన క్రిమినల్ కేసుల్లో వాంగ్మూలం ఇచ్చా
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**శుభ తెలంగాణ : (చిలకలూరిపేట )ఆగస్టు 5** :తనపై తప్పుడు ఆరోపణలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. స్కిల్ డెవలప్మెంట్ కి నిధులు మంజూరు చేయించి స్కాంకి పాల్పడ్డారని తనపై నిరాధార ఆరోపణలు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అజయ్ రెడ్డిపై,
స్కిల్ స్కాంపై ఈడి కొరడా అంటూ అభూతకల్పనలతో కథనం రాసి తన పరువుప్రతిష్టలకి భంగం కలిగించిన సాక్షిపై మంగళగిరి అడిషినల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు నారా లోకేష్ దాఖలు చేశారు. ఈ కేసులకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట శుక్రవారం వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మంగళగిరి టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.
నియంత జగన్ కి మూడు కోరికలున్నాయి. అందులో మొదటిది తల్లి, చెల్లిని గెంటేయడం అయిపోయింది. రెండోది రాజకీయ ఎదుగుదలకి అడ్డుగా ఉన్న బాబాయ్‌ని లేపేశారు. ఇక మూడోది చంద్రబాబు గారిని, నన్ను ఏదో ఒక తప్పుడు కేసులోనైనా ఒక్క రోజైనా అరెస్ట్ చేయించడం. ఇది సాధ్యం కాలేదు. అందుకే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

జగన్ లా నేను అవినీతి చేయలేదు. నీతిగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నాను. మాపై వందల ఆరోపణలు చేసి నిరూపించలేకపోయారు. ఇప్పటివరకూ వైసీపీ చేసిన పింక్ డైమండ్ మాయం, టిడిపి ప్రభుత్వ హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి, అమరావతి ఇన్ సైడర్ ట్రేడింగ్, ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్మెంట్ స్కాంలలో ఏ ఒక్కదానిలో ఒక్క ఆధారమూ బయటపెట్టలేదు. ఒక్క కేసూ నిరూపించలేదు. మా పిన్ని చనిపోతే నాపై చాలా ఘోరమైన ఆరోపణలు చేసింది వైసీపీ. నా తల్లి, భార్య, కొడుకు దేవాన్ష్‌ని కూడా ట్రోల్ చేస్తున్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఐటీ ఇన్సెంటివ్‌లు ఇచ్చానని ఆరోపించారు. విశాఖ ఎయిర్ పోర్టులో 25 లక్షల స్నాక్స్ తిన్నానని తప్పుడు రాతలు రాయించారు. నాడు ఎన్టీఆర్ నుంచి నేడు నా దాకా మా కుటుంబంపై చేసిన ఏ ఆరోపణా నిరూపించలేకపోయారు. ఇదీ మా నీతి-నిజాయితీకి నిదర్శనం. భారతదేశంలోనే ప్రతి ఏటా ఆస్తులు ప్రకటించే ఏకైక కుటుంబం మాది. జగన్ లా తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని దోచుకోలేదు. ఉదయం ఏదైనా కంపెనీకి భూమి ఇస్తే సాయంత్రం జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టించలేదు. తప్పులు చేసిన జగన్ లా 16 నెలలు జైలుకెళ్లలేదు.

జగన్ ది జైలు లైఫ్..నాది కాలేజీ లైఫ్
జగన్‌కి జైలు మేట్స్ ఉంటే నాకు క్లాస్ మేట్స్ ఉన్నారు. నా కుటుంబం, మన తెలుగుదేశం పార్టీపై విషప్రచారం చేశారు. నా క్యారెక్టర్ అసాసినేషన్ చేసేందుకు అన్ని మార్గాల్లోనూ ఫేక్ ప్రాపగాండా చేస్తున్నారు. తప్పులు చేయను. తప్పుడు ప్రచారం చేసే ఎవ్వరినీ వదిలిపెట్టను. అందుకే వరసగా తప్పుడు ఆరోపణలు చేసిన, కట్టుకథలు రాసిన%ట% వారందరిపైనా పరువునష్టం దావాలు వేస్తున్నాను. ఇప్పటివరకూ సివిల్ క్రిమినల్ కలిపి 8 కేసులు వేశాను. ఇంకా వేస్తాను. చట్టాన్ని ఉల్లంఘించి మరీ టిడిపి కేడర్‌ని ఇబ్బంది పెడుతున్న అధికారులు, మీడియా సంస్థలపైనా న్యాయపోరాటం కొనసాగుతుంది. తప్పుడు వార్తలు రాయాలన్నా, అవాస్తవ ప్రచారం చేయాలన్నా ఒక్కొక్కడూ భయపడేలా చేస్తాను.
నేను తప్పుచేస్తే నా తండ్రే నన్ను జైలుకి పంపుతాడు..జగన్ తండ్రిలా కాపాడడు..మేము ఆధారాలతో సహా జగన్ అవినీతిపై ఆరోపణలు చేశాం. యువగళం పాదయాత్రలో సాక్ష్యాలు, ఆధారాలతో వైసీపీ నేతలు, ఎమ్మెల్యేల బండారం బయటపెడుతున్నాను. ధర్మవరం కేటు గాడి బండారం ఆధారాలతో సహా బయటపెట్టాను. విజయసాయిరెడ్డి మాపై పింక్ డైమండ్ ఆరోపణలు చేశారు. జగన్ సీఎం, ఆయన బాబాయ్ సుబ్బారెడ్డి టిటిడి ఛైర్మన్. వీరి దగ్గర ఆధారాలు ఉంటే పింక్ డైమండ్ గుట్టు రట్టు చేయాలి కదా! తిరుమల వెంకటేశ్వరస్వామిని కూడా రాజకీయాలకు వాడుతున్న నీచులు వైకాపా వాళ్లు. దేవాన్ష్ ప్రతీ పుట్టినరోజుకి తిరుమలలో అన్నదానానికి ఇప్పటివరకూ 3 కోట్లు దానం చేశాం. మాపైనే ఆరోపణలు చేశారంటే ఏమనుకోవాలి. దజగన్ అందరిని మోసం చేశాడు. అమరావతిలో లిటిగేషన్?లో ఉన్న ల్యాండ్?లో పేదలకి ఇళ్ల పట్టాలు ఎలా ఇస్తాడు? మేం అధికారంలోకి వస్తే అన్ని రకాల మౌలిక వసతులతో పేదలకి ఇళ్లు కట్టిస్తాం. మంగళగిరిలో గెలవబోయేది టీడీపీనే. అందరి సంక్షేమం చూసే బాధ్యత నాదే.

# వృద్దునికి ఇచ్చిన మాట కోసం 12 నెలలుగా పెన్షన్



**శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా కొమరోలు మండలం లోని రెడ్డిచర్ల గ్రామానికి చెందిన సీమోను (100) అనే వృద్దునికి కనీస వసతులు లేని పక్షంలో అతని పరిస్థితిని గమనించిన అమ్మా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొనేని వెంకటేశ్వర్లు ఆ వృద్దునికి జీవితకాలం నెలసరి పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం నేటికీ 12 మాసములు కాగా ఈ ఆగస్ట్ నెల పెన్షన్ శుక్రవారం నాడు ఆ వృద్దునికి స్థానిక ఉప సర్పంచ్ గొంగటినాగశేషులు ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా బొర్రా ఈశ్వర కుమార్ మాట్లాడుతూ అమ్మా సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధుని పరిస్థితి అర్థం చేసుకుని ఈ నెల పెన్షన్ అందించుటకు ముందుకు వచ్చిన అమ్మా ఫౌండేషన్ టీం సభ్యుడు దేమ పోతులూరి కృతజ్ఞతలు తెలిపారు.అలానే నియోజక వర్గంలోని వారు తమ పరిసర ప్రాంతాలల్లో వృద్ధులు,వికలాంగులు,నిరుపేదలు ఎవరైనా ఉంటే అమ్మా ఫౌండేషన్ కి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సేవా సంస్థ సభ్యులు, బొర్రా సుబ్బారాయుడు , పపిషెట్టి వీరేంద్ర బాబు , బొర్రా ఈశ్వర్ కూమర్, తదితరులు పాల్గొన్నారు.

# మోసాల రజిని... చేసిన పనేమి?: మాజీమంత్రి ప్రత్తిపాటి

- మంత్రి రజినితో బహిరంగ చర్చకు సిద్ధమే: ప్రత్తిపాటి
- చంద్రబాబు, లోకేష్ పై రజిని విమర్శలు ఖండించిన ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ :**చంద్రబాబు, లోకేష్ పై మంత్రి రజిని విమర్శలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని మాజీమంత్రి,
తెదేపా సీనియర్ నేత ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. చంద్రబాబు, లోకేష్ పేర్లు ఎత్తే అర్హత కూడా మంత్రి రజినికి లేదని ప్రత్తిపాటి మండిపడ్డారు. చిలకలూరిపేటలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ పై మంత్రి రజిని విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు, లోకేష్ ను శాశ్వతంగా ఇంటికి పంపడానికి వాళ్లు ఏమైనా సైబరాబాద్ మీద మొలిచిన మొక్కలు అనుకుంటున్నావా అని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం ప్రభంజనంతో వైకాపా పునాదులు కదులుతున్నాయని.. అందుకే ఆ పార్టీ నేతలు బెంబేలెత్తి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. యువగళం పాదయాత్ర తర్వాత వైకాపాలో ఏ ఒక్కరూ గెలవరని.. వైకాపాను శాశ్వతంగా బంగాళాఖాతంలో కలిపేందుకు ఐదు కోట్ల ఆంధ్రులు ఎదురుచూస్తున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. మంత్రి రజిని పగటి కలలు కంటోందని.. వాస్తవానికి, ఊహలకు భిన్నంగా కనిపించే సరికి రజిని రెచ్చిపోతున్నారని... తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు భాషలో స్వరాన్ని పెంచుతున్నారన్నారు. చిలకలూరిపేట ప్రజలు గెలిపించి నాలుగున్నారేళ్లైందని. మంత్రి ఏం చేశారో చెప్పాలన్నారు. తన అసమర్థతతో చిలకలూరిపేటకు తీరని ద్రోహం చేశారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. చిలకలూరిపేటకు రజిని హయాంలో కొత్తగా ఒక్క ప్రాజెక్టు గానీ, అభివృద్ధి పని గానీ చేశారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. మేం సెల్ఫీ ఛాలెంజ్ చేసిన తర్వాతనే ప్రభుత్వంలో చలనం వచ్చిందని.. తెదేపా హయాంలో నిర్మించిన వాటికి రిబ్బన్ కటింగ్ లు చేసుకుంటున్నారని విమర్శించారు. మంత్రి రజిని అవినీతి నిరూపణకు బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని.. సమయం, వేదిక చెబితే ఏ క్షణమైనా చర్చకు సిద్ధమేనని.. బహిరంగ చర్చకు వచ్చే ధైర్యం మంత్రి రజినికి ఉందా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. వంద పడకల ఆస్పత్రి, కేంద్రీయ విద్యాలయం, బైపాస్ సహా దేనిపైనైనా చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ప్రత్తిపాటి స్పష్టం చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత బైపాస్ పనులు ఎందుకు ఆపారో రజిని చెప్పాలని.. సీఎంవో ద్వారా ఒత్తిడి తెచ్చి గుత్తేదారును బెదిరించి కోట్లు దండుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. తాము సెల్ఫీ ఛాలెంజ్ చేసిన తర్వాతనే వంద పడకల ఆస్పత్రిలో డైట్ అమలు చేశారని తెలిపారు. మంత్రి రజిని పగటి కలలు కంటోందని.. వచ్చే ఎన్నికల తర్వాత ఆమె శాశ్వతంగా ఇంటికే పరిమితం అవుతారని పేర్కొన్నారు. లోకేష్ ను అడ్డుకోవడానికి జగన్ వద్దనున్న అస్త్రాలన్నీ అయిపోయాయని.. అందుకే మంత్రులను లోకేష్ పైకి పంపుతున్నారని ప్రత్తిపాటి అన్నారు. ఇప్పటికైనా మంత్రి రజిని సోకులు, సొల్లు కబుర్లు పక్కనపెట్టి చేతనైతే నియోజకవర్గంలో రోడ్లపై గుంతలనైనా పూడ్చాలన్నారు.

# రాష్ట్ర బిజెపి కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు సరదాగా పాత స్నేహితులు తో కబుర్లు



**శుభ తెలంగాణ :**నా చిన్ననాటి స్నేహితులు నా క్లాస్మేట్స్ అయిన రిటైర్డ్ ఎస్పీ ఐపీఎస్ డి కోటేశ్వరరావు మరియు నాగరాజు గార్లతో సరదాగా కబుర్లు

# ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంపై ఐ టి & ఐ టి సంస్థలతో ఇంటరాక్టివ్ సమావేశం




**శుభ తెలంగాణ :**ఈరోజు, 4 ఆగస్టు 2023, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ %డ% రమేష్ కాజా, ఎస్ సి ఎస్ సి సెక్రటరీ జనరల్ మరియు ఇతర సీనియర్ పోలీసు అధికారులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంపై కొన్ని పెద్ద ఐ టి %డ% ఐ టి ఎస్ సంస్థలతో ఇంటరాక్టివ్ సమావేశాన్ని నిర్వహించారు. . ఇంటరాక్షన్‌లో శ్రీ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, "సైబరాబాద్ పోలీసులు చాలా విధాలుగా చురుకుగా ఉన్నారు మరియు ఇది ఒక ముఖ్యమైన సమావేశం, పరిశ్రమ నుండి ఇన్‌పుట్‌లను తీసుకొని పరిశ్రమకు ఆమోదయోగ్యమైన దశలను చేరుకోవాలనుకుంటున్నాము, ఇది పరిస్థితికి మార్గం సుగమం చేస్తుంది. ఉద్యోగులు రోడ్డు మీద కనీసం సమయం గడపవలసి ఉంటుంది - ఆఫీసు లేదా ఇంటికి చేరుకోవడానికి. పరిశ్రమ నుండి వచ్చిన కొన్ని సూచనలు లాగ్-ఇన్‌లు మరియు లాగ్-అవుట్‌ల యొక్క అస్థిరమైన సమయాలు, అన్నింటిలో ఉద్యోగుల హాజరును కూడా అధిగమించాయి. మిస్టర్ స్టీఫెన్ రవీంద్ర ఈ సమావేశానికి హాజరైన పరిశ్రమకు ధన్యవాదాలు తెలిపారు మరియు సమావేశానికి క్యాప్ జెమిని, కాగ్నిజెంట్, టి సి ఎస్, హెచ్ ఎస్ బి సి, జె పి మోర్గాన్, డెలాయిట్, ఐసిఐసిఐ బ్యాంక్, విప్రో, టెక్ మహీంద్రా, విర్టుస, హైసీ ప్రతినిధులు హాజరయ్యారు. రమేష్ కాజా తన ప్రసంగంలో, ఈ రకమైన ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహించడంలో ఎస్ సి ఎస్ సి కీలక పాత్ర పోషిస్తోందని మరియు సంఖ్యను తగ్గించడానికి వివిధ పద్ధతులను అన్వేషించాలని సంస్థలను అభ్యర్థించారు. కార్ పూల్‌ను ఆశ్రయించడం ద్వారా ఐ టి కారిడార్‌లోకి ప్రవేశించే / నిష్క్రమించే నాలుగు చక్రాల వాహనాలు, ఇంటి నుండి పని చేయడానికి కస్టమర్ కాని పాత్రలు లేదా పాక్షిక హాజరు, ముందస్తు లాగ్-ఇన్‌లు మరియు ముందస్తు లాగ్-అవుట్‌లు మరియు పెద్ద ఐటి పార్కులను కూడా పని ప్రారంభించమని అభ్యర్థించారు. ప్రైవేట్‌ను తగ్గించడానికి రవాణాను అందించడానికి నోడల్ పాయింట్
ఈ సమావేశంలో సీనియర్ పోలీసు అధికారులు, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్, నారాయణ నాయక్, ఐ పీఎస్, డి సి పి ట్రాఫిక్ 1, హర్షవర్ధన్, ఐ పీఎస్, డి సి పి ట్రాఫిక్ ఐ టి శ్రీనివాసరావు, డి సి పి మాదాపూర్ సందీప్, ఏ సి పి రవీదర్ రెడ్డి మరియు ఇతర అందరూ పాల్గొన్నారు.
సీనియర్ ట్రాఫిక్ అధికారులు.

# డబుల్ బెడ్ రూమ్ కోరకు వ్యక్తి హల్చల్



**శుభ తెలంగాణ :** పుల్కల్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరైన తనకు అప్పజెప్పకపోవడంతో మనస్థాపానికి గురై ప్రాణాలపై కి తెచ్చుకున్న యువకుడు. పుల్కల్ గ్రామానికి చెందిన బట్టు చిరంజీవి రాజు తన దగ్గర ఉన్న ఒక ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు ఇల్లు లేకపోవడంతో తను డబల్ బెడ్ రూమ్ కు అప్లై చేసినాడు డబల్ బెడ్ రూమ్ మంజూరైనందున తనకు రూమ్ అప్పజెప్పాలని నాయకులకు అధికారులకు గత రెండు సంవత్సరాలుగా తన గోడు విన్నవించుకున్నాడు అయినా ఎవ్వరి దగ్గరి నుండి ఎటువంటి సమాధానం లేకపోవడంతో నాకు ఇల్లు మంజూరైన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడం లేదు పుల్కలు వచ్చి ఉందామంటే ఇల్లు లేనందున నేను ఒంటరి వాడిని అయిపోతున్నాను అందుకే నాకు ఇల్లు ఇవ్వనందుకు నిరసనగా నేను ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ డబ్బాతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసాడు.ఈ క్రమంలో సంగారెడ్డి ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో నిరసన వ్యక్తం చేస్తున్న వ్యక్తి పైనుండి బస్సును తీసుకెళ్లాడు దీనితో బట్టు చిరంజీవి రాజు కాళ్లు పై నుండి బస్సు చక్రాలు వెళ్లగా కాలు నుజ్జు నుజ్జు అయింది.వెంటనే అక్కడికి పోలీసులు చేరుకొని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి కూడా ఇవ్వకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రజలు అనుకుంటున్నారు.

# డ్రంక్ & డ్రయివ్ , నెంబర్ ప్లేట్ లేని వాహనాలు , బ్లాక్ ఫిలిం పై స్పెషల్ డ్రైవ్‌లి చేసిన బయ్యారం సర్కిల్ పోలీసులు




**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ వద్ద మహబూబాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం డ్రంక్ డ్రయివ్ ,నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలు తనిఖీ స్పెషల్ డ్రైవ్ ను బయ్యరం సిఐ బాబు రావు నేతృత్వంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి తోపాటు, శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై , ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇట్టి వాహనాల పై కేసులు నమోదు చేయడం జరిగింది కార్యక్రమంలోబయ్యారం ఎస్సై ఉపేందర్, గార్ల ఎస్సై వెంకన్న మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చొరవతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళలోని భాగంగా శుక్రవారం రాయికోడ్ మండల కర్చాల్ గ్రామానికి చేనదిన యువకులకు జహిరాబాద్ ఆర్ టీ ఓ ఆఫీస్ లో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లర్నింగ్ పత్రాలను రాష్ట్రీయ బసవదల్ అధ్యక్షులు దాడువై పవన్ కుమార్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంప లింగం,సయ్యద్ మోసిన్, చాకలి శివకుమార్, కటికె సందీప్, గాజుల విమల్,గాజుల రమేష్,గొల్ల మల్లేశం, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం జరిగింది.

# ద్రోణాచార్య అవార్డు పొందిన ప్రతిభ..



**శుభ తెలంగాణ :**11 వ నేషనల్ చెస్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 31 జులై నుంచి 3 ఆగస్టు 2023, డార్జిలింగ్ లో జరిగిన పోటీల్లో పాల్గొని మహిళల 44 కేజీ విభాగం లో తక్కడపల్లి ప్రతిభ మొదటి స్థానం లో నిలిచి, ప్రపంచ స్థాయి పోటీలకు వరుసగా రెండవ సారి ఎన్నికైంది. ద్రోణాచార్య అవార్డు పొందిన వెంకటేశ్వర రావు గారి ఆధ్వర్యంలో %డ% చెస్ బాక్సింగ్ అధ్యక్షుడు మోంటు దాస్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న ప్రతిభ తక్కడపల్లి తనకు స్పాన్సర్ షిప్ అందించిన మాజీ ప్రధాని %ా.ఎ%.నరసింహా రావు గారి మనవరాలు అజిత సురభి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
5 ఆగస్టు 2023
www.subhatelangana.in


# యువకుడు అత్మహా త్య యత్నం...



**శుభ తెలంగాణ :** పిట్లం మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం జనగాం కృష్ణ అతని స్నేహితులతో కలసిచేపలు పట్టడానికి నల్లవాగు మత్తడిలోచేపలు పడుతుండగా జనగాం కృష్ణ అనేవ్యక్తి వరదలో కొట్టుకపోయి మరణించిన విషయం తెలిసిందే అతనితోపాటు మరో ముగ్గురు వెళ్లినట్టు సమాచారం అందులో ప్రేమ్ సాగర్ అనే వ్యక్తి ఉన్నట్లు గుర్తించి కులపెద్దలు అతనికి నాలుగు లక్షల రూపాయలు జరిమానా విధించగా మనస్థాపంతో పురుగుల మందు తాగినట్లు తెలిసింది వెంటనే అతనికి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసి మెరుగైన వైద్య కోసం బాన్సువడకు తరిలించినట్టు కుటుంబ సభ్యులు తిపారు

# ఏ.ఎన్.ఎం ల ముందస్తు అరెస్ట్....!




**శుభ తెలంగాణ :**మండల కేంద్రంలో ఏఎన్ఎంలను శుక్రవారం ముందస్తు అరెస్టు చేయడం జరిగినది. వీరు గత 16 సంవత్సరాలనుండి సెకండ్ ఏఎన్ఎం గా యస్ /సి లలో వర్క్ చేస్తున్నా ఫస్ట్ ఏఎన్ఎం ఎంత వర్క్ చేస్తున్నారో వీరు కూడా గత 16 సంవత్సరాలనుండి వర్క్ చేస్తున్నారు.ఇప్పుడు వీరిని ఎగ్జామ్స్ లేకుండా పర్మినెంట్ చేయాలనీఈరోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నదని తెలిసి వీరిని ముందస్తు గా అరెస్ట్ చేసారు. వీరి యొక్కడిమాండ్ ఏంటంటే రెండవ ఏఎన్ఎం లలో వయస్సుఎక్కువ వున్నవాళ్లు వున్నారు ఇప్పుడు వున్నా పరిస్థితి లో యధావిధిగా పెర్మనెంట్ చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అరెస్ట్ అయిన వారిలో సమ్మక్క అచ్చమ్మ పద్మ సుశీల సునీత ఉపేంద్ర బాయి వాణి అరుణ తదితరులు ఉన్నారు.

# డా.దాస్యం అభినవ్ భాస్కర్ ను సన్మానించిన విజయ్




**శుభ తెలంగాణ :**కాకతీయ విశ్వవిద్యాలయం నుండి కామర్స్ విభాగంలో ఆచార్య రాజేశం పర్యవేక్షణలో పి.హెచ్.డి పూర్తి చేసి ఉన్నత విద్యలో సైతం ఉన్నత మెట్టుకు చేరుకున్న యువనేత 60వ డివిజన్ కార్పొరేటర్, దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ ను ఈ సందర్భంగా ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ పిన్నింటి విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పోచంపల్లి ఇక్కత్ శాలువ, రాబిన్ శర్మ పుస్తకం అందించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పిన్నింటి విజయ్ కుమార్ అభినవ్ భాస్కర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించి...పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో తన తండ్రి ప్రణయ్ భాస్కర్ వారసత్వాన్ని పునికిపుచ్చుకుని కార్పొరేటర్ గా ప్రజల మన్నలను పొందుతూ... సర్వోదయ, ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ.... హనుమకొండ ప్రజలకు భరోసాను కల్పిస్తున్నారు. పలు రంగాల్లో చురుకుగా ఉంటూనే పరిశోధన రంగంలో సైతం ఆసక్తి కనబర్చి చరిత్ర గల కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఉన్నతమైన పి.హెచ్.డి పట్టాను పొంది నాలాంటి అనేక మందికి ఆదర్శంగా నిలిచారని విజయ్ కొనియాడారు.

# పెద్దవంగర మండల నూతన తహసీల్దార్

**పదవి బాధ్యతలు స్వీకరించిన వి. మహేందర్**



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల నూతన తహసీల్దార్ గా వి. మహేందర్ పదవి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి తన విధులు నిర్వహించునున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ (ఆప్కాబ్) వజ్రోత్సవ వేడుకలు

- విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (ఆప్కాబ్) వజ్రోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం వైయస్.జగన్.
- వజ్రోత్సవం సందర్భంగా ఆప్కాబ్ కొత్త లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్.
- ఆప్కాబ్ బ్రాండ్ ఐడెంటిటీ గైడ్‌లైన్స్ (బిఐజి) బిగ్ పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం.
- అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన డీసీసీబీలకు అవార్డులు అందజేసిన సీఎం శ్రీ వైయస్.జగన్.
- సహకారరంగ చరిత్రలో ప్రత్యేకమైన రోజు.



**శుభ తెలంగాణ :**రాష్ట్ర కోపరేటివ్ చరిత్రలో అంటే సహకార రంగ చరిత్రలో ఈ రోజు చాలా ప్రత్యేకమైనది. కారణం ఈ రోజు ఆప్కాబ్ షష్టిపూర్తి జరుపుకుంటుంది. రాష్ట్రంలో రైతులకు అండగా నిలుస్తూ.. బ్యాంకింగ్ సేవల్లో రాష్ట్ర సహకార బ్యాంకు ఆప్కాబ్ నేటితో 60 సంవత్సరాలు పూర్తి చేసుకుంది కాబట్టి.. ఈ రోజుకు ఒక విశిష్టత ఉంది. ముఖ్యంగా కోపరేటివ్ బ్యాంకు ఈ 60 సంవత్సరాల ప్రయాణం.. ఎలా ఉంది అని వెనక్కి తిరిగి చూసుకుంటే... చాలా గొప్పగా నిలబడింది అని చెప్పుకునే స్థాయిలో ఆప్కాబ్ ఉంది. ఈ సందర్భంగా రైతన్నలకు, బ్యాంకు సిబ్బందికి, బ్యాంకును సమర్థవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్యానికి, బ్యాంకు కార్యకలాపాలలో పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా నా తరపున అభినందనలు తెలియజేస్తున్నాను.

ఈ రోజు మనందరికి తెలిసిన ఒక నానుడి కూడా చెప్పాలి. భారతరైతు అప్పుల్లోనే పుడతాడు.. అప్పుల్లోనే పెరుగుతాడు.. అప్పుల్లోనే తాను చనిపోతాడనే నానుడి ఒకప్పుడు ఉండేది. కారణం ఏమిటంటే.. విత్తనం నుంచి పంట కోత వరకూ అన్నింటిలోనూ రైతులకు పెట్టుబడి అవసరం. ఆ పెట్టుబడి అవసరం అయినప్పుడు దానికోసం రైతన్నలు అప్పు చేయాల్సి వస్తుంది. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్న పరిస్థితులు వల్ల ఈ నానుడి వచ్చింది.

**విప్లవం లాంటి మార్పు...**

అప్పుడు విప్లవంలా ఒక మార్పు జరిగింది. అదేమిటంటే.. ఎప్పుడైతే రైతులకు దగ్గరగా బ్యాంకింగ్ వ్యవస్థ అడుగులు వేసిందో అప్పుడే.. రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఒక్క మార్పుతో వ్యవసాయంలో రైతులు నిలబడగలిగే పరిస్థితి వచ్చింది. ఈ మార్పును మరింత ముందుకు తీసుకువెళ్తూ ఈ రాష్ట్రంలో మన బ్యాంకు, రైతుల బ్యాంకు అయిన ఆప్కాబ్ అనే కోపరేటివ్ బ్యాంకు వచ్చింది. ఒక చారిత్రాతక అవసరం అయిన సందర్భంలో ఈ బ్యాంకు వచ్చింది. రైతన్నలను చేయిపట్టుకుని నడిపించింది. ఇటువంటి ఈ బ్యాంకు ఎన్నో ఒడిదుడికులును కూడా చూసింది.

**ఆప్కాబ్- వైఎస్సార్-మార్పులు.**

గతంలో ఎన్నో ఇబ్బందకర పరిస్థితులను ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయి. అప్పట్లో ఇటువంటి పరిస్థితి ఉన్నప్పుడు.. నాన్నగారు, ప్రియతమ నేత రాజశేఖరరెడ్డి గారు కొన్ని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఆప్కాబ్‌ను నిలబెట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. అప్పట్లో వైద్యన్యాథన్ సిఫార్సులను తాను ఆమోదించి.. సహకార పరపతి వ్యవస్థ అంటే కోపరేటివ్ క్రెడిట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడం కోసం రూ.1850 కోట్లు ఇచ్చిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ఇదొక్కటే కాకుండా రైతులకు మరింత మంచి జరగాలని 9 జిల్లా కేంద్ర సహకారబ్యాంకులు(డీసీసీబీ)కు అప్పట్లో రూ.217 కోట్లు షేర్ కేపిటల్‌గా ఇన్‌ఫ్యూజ్ చేసి సహకార రంగాన్ని ఆదుకున్నారు.

**పావలా వడ్డీ - రైతు రుణాలు..**

రైతులకు మరింత తోడుగా నిలుస్తూ.. 2008 ఖరీఫ్ నుంచి పావలా వడ్డీకి రుణాలు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి గారు. నాన్నగారు చనిపోయిన తర్వాత మళ్లీ అదే ఒడిదుడుకులు ఈ సహకార రంగంలో ఎదురవడం చూస్తున్నాం. అటువంటి పరిస్థితుల్లో ఈ బ్యాంకును మళ్లీ నిలబెట్టాలి.. తోడుగా నిలబడాలని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దిశగా ఆలోచనలు చేయడం మొదలుపెట్టి.. వేగంగా అడుగులు కూడా వేస్తున్నాం.

**మరింత మెరుగ్గా ఆప్కాబ్...**

మనం అధికారంలోకి వచ్చిన వెంటనే 2019లో నాబార్డ్ కన్సెల్టెన్సీ సర్వీసు అయిన నాబ్‌కాన్స్(నాబార్డు కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైయివేట్ లిమిటెడ్) అధ్యయం చేయమని.. అప్కాబ్‌ను మెరుగైన పరిస్థితుల్లోకి ఎలా తీసుకొని పొగలుగుతామో అధ్యయనం చేయమని నాబ్‌కాన్స్ బృందానికి బాధ్యతలు అప్పగించాం. వారు దాదాపు ఏడాది టైం తీసుకుని.. ప్రతి బ్యాంకు తిరిగి ఉన్న పరిస్థితులు అన్నీ గమనించారు. కొన్ని సూచనలు, సలహాలు అందించారు. వాటిన్నింటినీ పరిగణలోకి తీసుకుంటూ రాష్ట్రంలో సహకార సంఘాలు, రైతుల ప్రస్తుత పరిస్థితి, అవసరాలకు అనుగుణంగా 1964 నాటి చట్టాన్ని సవరించాం. అనంతరం కోపరేటివ్ గవర్నెన్స్‌ను మరింత మెరుగుపరుస్తూ.. ఆప్కాబ్‌లో డీసీసీబీ బోర్డులలో ప్రొఫెషనల్స్ కూడా ఉండేటట్టుగా మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే చర్యలు తీసుకున్నాం. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. సామర్థ్యం పెరుగుతుంది. ప్రొఫెషనల్ డైరెక్టర్లు ఎప్పుడైతే బ్యాంకుల్లో కూర్చోవడం మొదలుపెట్టారో.. అప్పుడు రాజకీయంగా వేరే అడుగులు వేసే కార్యక్రమాలు కూడా తగ్గే పరిస్థితి వచ్చింది.

అదే విధంగా పారదర్శకత, సామర్థ్యం పెంచడంలో భాగంగానే... డీసీసీబీల సీఈఓల ఎంపిక కూడా రాష్ట్రస్థాయిలో ఒక కామన్ సెలక్షన్ కమిటీ ఏర్పాటు చేసి.. దాని ద్వారా చేయడం మొదలుపెట్టాం. తద్వారా డీసీసీబీల సీఈఓలను కూడా మరింత ప్రొఫెషనల్‌గా ఎన్నుకునే కార్యక్రమం తీసుకొచ్చాం. వీటితో పాటు ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం మూలధనాన్ని సమకూర్చుకోలేని డీసీసీబీలకు ఆప్కాబ్‌కు గత ఏడాది రూ.295 కోట్లు షేర్ కేపిటల్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఫ్యూజ్ చేసింది.

**ఆప్కాబ్ -డిజిటలైజేషన్- కంప్యూటరైజేషన్**

ఇవన్నీ ఆప్కాబ్‌ను బలోపేతం చేసే దిశగా వేసిన అడుగులు. ఇదొక్కటే కాకుండా.. మొత్తం ఆప్కాబ్ వ్యవస్థలన్నింటిలోనూ కూడా పారదర్శకతను, సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ వ్యవస్థలన్నింటిలోనూ డిజిటలైజేషన్, కంప్యూటరైజేషన్‌ను తీసుకుని వచ్చాం. టీసీఎస్‌ను ఇన్‌వాల్వ్ చేసి ఈ ప్రక్రియను వేగంగా చేపడుతున్నాం.

రాబోయే రోజుల్లో డిజిటలైజేషన్‌లో భాగంగా ప్రతి ప్యాక్‌కు పూర్తిగా అనుసంధానం అయిన వెంటనే.. పారదర్శకత, సామర్థ్యం అన్నవి గణనీయంగా పెరుగుతాయి.

**నాలుగేళ్లలో ప్రగతి...**

ఈ చర్యలన్నింటి వల్ల రాష్ట్రంలో వ్యవసాయ పరపతి సంఘాల వ్యవస్థ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఏ స్థాయిలో అభివృద్ధి ఉందంటే... 2019 నుంచి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సహకార బ్యాంకుల వాణిజ్య కార్యకలాపాలు 24 శాతం పెరిగాయి. ఆప్కాబ్ లావాదేవీలు గణనీయంగా విస్తరించాయి. 2019 మార్చి 31న.. మనం అధికారంలోకి వచ్చేనాటికి రూ.53,249 కోట్లుగా ఉన్న సహకార బ్యాంకుల పరపతి ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.1,05,089 కోట్లకు చేరింది. నాలుగేళ్లలో ఏకంగా రెట్టింపు అయింది. అలాగే 2019లో రూ.13,700 కోట్లుగా ఉన్న ఆప్కాబ్ పరపతి నాలుగేళ్లలో 2023 నాటికి ఏకంగా రూ.36,700 కోట్లకు పెరిగింది. దాదాపు మూడురెట్లు పెరిగింది.

**లాభాల బాటలో డీసీసీబీలు...**

గత ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఏలూరు మినహా అన్ని డీసీసీబీలు లాభాల్లో నడుస్తున్నాయి. నిజంగా ఎంత బాగా నడుస్తున్నాయి అంటే 36 ఏళ్ల తర్వాత లాభాలు గడించిన కర్నూలు డీసీసీబీని ఇవాల మనం చూస్తున్నాం. 28 సంవత్సరాల తర్వాత లాభాలు పొందిన కడప డీసీసీబిని కూడా చూస్తున్నాం. ఈ సందర్భంగా ఇంత గొప్ప అడుగులు వేయగలిగినందుకు, వేయించినందుకు సిబ్బందికి, యాజమాన్యానికి అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను.


**భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు...**

ఇంతకముందు నేను చెప్పినట్టుగా.. ఎప్పుడైతే డిజిటలైజేషన్, కంప్యూటరైజేషన్ పూర్తవుతుందో, ఆప్కాబ్, డీసీసీబీల బలోపేతం ప్యాక్స్(పీఏసీఎస్) వరకు తీసుకుని రావడం ఎప్పుడు పూర్తవుతుందో... అప్పుడు ఇవాళ మనం చూస్తున్న మార్పు కన్నా మెరుగైన ఫలితాలు కూడా రాబోయే రోజుల్లో చూస్తాం. దీనికోసం ప్రత్యేకంగా రూ.25 కోట్లు నిధులు కేటాయించాం. వాటితో పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఇదొక్కటే కాకుండా ప్యాక్స్‌ను ఆర్‌బీకేలకు అనుసంధానం చేసే గొప్ప మార్పు కూడా జరిగింది. రైతును ప్రతి అడుగులోనూ గ్రామస్థాయిలో చేయిపట్టుకుని నడిపిస్తున్న వ్యవస్థ.. రైతు భరోసా కేంద్రాలు. ఈ ఆర్బీకేలను ప్యాక్స్‌కు అనుసంధానం చేశాం. ఆ తర్వాత ఈ వ్యవస్థను డీసీసీబీకి అనుసంధానం చేశాం. డీసీసీబీ నుంచి ఆప్కాబ్‌కు అనుసంధానం చేసే గొప్ప ప్రక్రియ జరుగుతుంది. ఈ రోజు మిగిలిన బ్యాంకుల సహాయసహకారాలతో ప్రతి ఆర్బీకేలోనే బ్యాంకింగ్ కరస్పాండెంట్లు కూడా అందుబాటులో ఉన్నారు. డిజిటలైజేషన్, బ్యాంకింగ్ కరస్పాండెంట్లు, ఆర్బీకేలతో అనుసంధానం ఇవన్నీ కూడా రాబోయే రోజుల్లో విప్లవాత్మక మార్పులు గ్రామస్థాయిలోనే జరుగుతాయి అని చెప్పడానికి నిదర్శనంగా నిలబడతాయి.

# మునుగనూరు గ్రామరెవిన్యూ ప్రభుత్వ భూమిలో జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల తంతు...!

**ప్రభుత్వభూమిగా ధరణి రికార్డుల్లో నిర్దిష్టం..**

**శుభ తెలంగాణ :** కలం పట్టిన చేతులే జర్నలిజం ముసుగులో ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడుతున్నారా.. జర్నలిజం కాలాన్ని తాకట్టుపెట్టి చోటామోటా రాజకీయ నాయకులతో కుమ్మకై కబ్జాల పర్వానికి తెరతీశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఐటి శాఖ, పురపాలక మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన హామీలు అక్రమార్కులకు తెరతీశాయా? జరుగుతున్న ప్రభుత్వ భూ అక్రమాల పరావం అందుకు నిజం కాదా.. కలం మాటన అనర్హుల జాబితాను తయారుచేసి ఇద్దరు ఎమ్మెల్యేలను తప్పదో పట్టించిన ఐదుగురిలో నీతి ఉన్నదెంత! ఎమ్మెల్యేలను తప్పదవ పట్టించి భు అక్రమణలకు తెరతీశారు. జాబితాను తయారు చేసిన వారిలో ఆ ముగ్గురు సాదించిన అవినీతి భూ అక్రమల ఉదాంతంలో అర్హులైన జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగింది. ముసుగు జర్నలిస్టులు సాధించిన భూ అక్రమణాల ఉదంతానికి ముంగనూరు గ్రామపంచాయతీ రెవెన్యూ వేదిక అయింది. ఈ భూమికి సంబంధించి విశ్వాసనీయ సమాచారం ప్రకారం సేకరించిన వివరాలు భూఅక్రమణల పర్వంలో సాగుతున్న అక్రమ నిర్మాణాల పై గ్రామస్తుల నుండి సేకరించిన వివరాలను విశ్లేషిస్తే విస్తుపోయేలా ఎన్నో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని ప్రభుత్వ భూములకు రెక్కలు వచ్చాయా.. మండల పరిధిలోని ప్రభుత్వ భూములు వైశాల్యమంతా.. వాస్తవికంగా ఉన్న భూవైశాల్యంపై రికార్డులు ఉన్నాయా.. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉండవలసిన భూములు అక్రమదారుల కబంధహస్తాల్లో బిక్కుబిక్కుమంటున్నాయి. మండల పరిధిలోని మునుగనూరు గ్రామ రెవిన్యూ సర్వేనెంబర్ 90లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 6.28 ఎకరాలు, సర్వేనెంబర్ 91 లో 37 గుంటలు, సర్వేనెంబర్ 89లో 10 గుంటలు, సర్వేనెంబర్ 85 లో 1.5 ఎకరాల, సర్వేనెంబర్ 83 లో 71.28 ఎకరాల, ప్రభుత్వ భూమి రికార్డుల్లో ఉంది. ఈ భూమిని అధికారికంగా ఎవరికి కేటాయింపులేవు. ధరణి భూ రికార్డుల్లోనూ అక్షరాల నిక్షిప్తం. కానీ గత నెల రోజులుగా భూ బకాసురులు, ముసుగు జర్నలిస్టులు ఏకమై భూ కబ్జా పర్వానికి తెరతీశారు.



అనుకున్నదే అనవుగా ప్రభుత్వం భూమిని ఆక్రమించి తలా ఇంత అంటూ పంపకాలు కూడా చేసుకున్నారు. సర్వేనెంబర్ 90లో దాదాపు 2.20 గుంటల భూమిలో రాత్రికిరాత్రి అక్రమార్కులు చొరబడ్డారు. విశేషం ఏమిటంటే ముసుగు జర్నలిజం లిస్ట్ కు తెరతీసిన ఆ కొందరు ప్రధాన రోడ్డు వైపు ప్లాట్లను తీసుకొని ద్వంద్వ నీతికి తెరతీశారు. ముసుగు జర్నలిజంలో ఈదోరకం తంతు అన్నిటికీ తామేనంటూ వాట్సప్ గ్రూపులో ఊదరగొడుతూ తోటి జర్నలిస్టుల నుండి అక్రమంగా భారీ వసుళ్ళకు పాల్పడినట్లు ఆరోపణలు.. ప్రభుత్వ భూములను అన్యక్రాంతం కాకుండా జర్నలిస్టు కలం కాపాడకపోగా ముసుగు జర్నలిజంలో స్వలాభాలకు లోనై ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా పగలు రాత్రి అనే తేడా లేకుండా అక్రమ నిర్మాణాలను వీరందరిలో నిరుపేద జర్నలిస్టులు కేవలం దాదాపు 15 మంది మాత్రమే ముసుగు జర్నలిజం మరో కేటగిరీలో ఉన్న వారంతా బడా బాబులే హైదరాబాద్ హెచ్ఎండిఏ పరిధిలో వారికున్న ఆస్తులు చూస్తే ముక్కున వేలేసుకోవాల్సిందే.. విలువైన భవనాలు, ఖరీదైన కార్లు, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారులే..! వీరి యొక్క లగ్జరీ జీవితం ఒకటైతే జర్నలిస్టు కోటాలో ఇప్పటికే పలుసార్లు ప్లాట్లు పొందిన లబ్ధిదారుల్లో వీరు మొదటి వరుసలో ఉన్న వారే. అనర్హులకు భూ కేటాయింపులు జరిగిన తీరుపై అధికారులు పూర్తిస్థాయిలో విచారించి ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ స్థానికులు రెవిన్యూ అధికారులకు ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. సర్వేనెంబర్ 90లో దాదాపు 2.20 ఎకరాల ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని గ్రామస్తులు ఇండ్లు లేని నిరుపేదలు డిమాండ్ చేస్తున్నారు. సర్వేనెంబర్ 90లో గల భూమిని భూసర్వే చేయించి కాపాడాలని మునగనూరు గ్రామస్తులు రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. ఈ భూతతంగంపై అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో అశోక్ రెడ్డిని వివరణ కోరగా పూర్తిస్థాయిలో విచారించి తగుచర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయించి ప్రభుత్వ భూమిని కాపాడుతామని ఎమ్మార్వో స్పష్టం చేశారు. ఈ అంశంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇబ్రహీంపట్నం రెవిన్యూ డివిజన్ ఆర్డిఓ, అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో రెవిన్యూ అధికారులు, స్పందించి ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల కబంధంల నుండి రక్షిస్తారని ఆశిస్తున్నాము.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
5 ఆగస్టు 2023
www.subhatelangana.in



# శాసన సభలో జరిగిన చర్చలో రహదార్ల అభివృద్ధి గురించి ప్రసంగించిన ప్రభుత్వ ఆరెకపూడి గాంధీ.

**శుభ తెలంగాణ :**మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైదరాబాద్ లో వ్యూహాత్మక రహదార్ల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ ఆర్ డి పి ) పై ఈ రోజు 04 .08.2023 శాసన సభలో జరిగిన చర్చలో పాల్గొని ,ప్రజా సౌకర్యార్థం

? క్రొత్తప్రతిపాదనలు

1. ఓ ఆర్ ఆర్ నుండి కొండాపూర్ (శిల్ప లే ఔట్ ఫ్లై ఓవర్) పని ఎప్పుడు పూర్తి అవుతుంది .
2. ఖాజాగూడ అండర్ పాస్
3. మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో విస్తరణ ప్రతిపాదనలను మంత్రిమండలిలో ఆమోదించినందుకు ధన్యవాదములు
4. లింగంపల్లిరైల్వేస్టేషన్ వద్ద రబ్ గాని రోబ్ గాని నిర్మించాలి
5. విప్రో జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మించాలి
6. మియాపూర్ చౌరస్తా నుండి గండి మైసమ్మ వరకు చేపడుతున్న 200 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
7. జే ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ , ఫ్లై ఓవర్ నిర్మాణం
8. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు
9. హెచ్ఎంటి స్వర్ణపురి నుండి పి జె ఆర్ ఎనక్లేవ్ వరకు లింక్ రోడ్డు వంటి అంశాల పై ప్రసంగించిన ప్రభుత్వ విప్ శ్రీ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ హైదరాబాద్ లో వ్యూహాత్మక రహదార్ల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ ఆర్ డి పి ) పై శాసన సభలో మాట్లాడటానికి అవకాశం కలిపించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు ,హైదరాబాద్ ను విశ్వనగరం గా తీర్చి దిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై ముఖ్య మంత్రి కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐ టి రంగం , అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో ముఖ్య మంత్రి కెసిఆర్ దూర దృష్టితో మరియు మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ ఆర్ డి పి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యం తో ఎస్ ఆర్ డి పి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినది అని, ఎస్ ఆర్ డి పి లో 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయినవి అని, మరొకటి పురోగతిలో ఉంది అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ప్రత్యమ్నాయ రోడ్లు ,ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనల తో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేయడం అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నాను అని ,అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేయడం జరిగినది .చాల సంతోషంగా ఉంది అని, ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి కేటీఆర్ కి ,అధికారులకు కృతఘ్నుతలు తెలియచేస్తూ మంత్రి ముందు మరిన్ని కొత్త ప్రతిపాదనలు పెట్టడం జరిగినది అని అందులో భాగంగా ప్రజా సౌకర్యార్థం మియాపూర్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో కారిడార్ విస్తరణ చేపడుతామని ఇటీవల మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని ఈ మెట్రో కారిడార్ ను పూణే నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఈ రోడ్డు మీద మియాపూర్ చౌరస్తా, ఆల్విన్ చౌరస్తా ల మీదుగా నిత్యం రోజు వారిగా లక్ష కు పైగా వాహనాలు ప్రయనిస్తున్నాయి అని, ఈ టాఫిక్ ఇక్కట్లు తప్పడానికి రెండు చౌరస్తాల మీదుగా బిహెచ్ఇఎల్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని, ఈ విధానం ద్వారా నిర్మాణం సాఫీగా సాగునని, స్థలం సేకరణ, భవనాల తొలగిపు వంటి ఇతర అంశాలు అవసరం ఉండదు అని తక్కువ ఖర్చుతో త్వరితగతిన నిర్మాణం జరుగునని, ఫ్లై ఓవర్ నిర్మాణము సులభతరం అవుతుంది అని, దీని పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, మరియు ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొండాపూర్(శిల్ప లే ఔట్) ఫ్లై ఓవర్ నిర్మాణం ఎప్పుడు పూర్తి చేసే సమయం తెలియచేయాలని,




లింగంపల్లిరైల్వేస్టేషన్ వద్ద రబ్ గాని రోబ్ గాని నిర్మించాలి అని, వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని, కాజా గూడ అండర్ పాస్ ను చేపట్టాలని, విప్రో జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మించాలి, జే ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ , ఫ్లై ఓవర్ నిర్మాణం, మియాపూర్ బొల్లారం చౌరస్తా నుండి గండి మైసమ్మ వరకు చేపడుతున్న 200 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు, హెచ్ ఎం టి స్వర్ణపురి కాలనీ నుండి పి జె ఆర్ ఎనక్లేవ్ వరకు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టి, ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. మరిన్ని ప్రత్యామ్నాయ రోడ్లు అడగడం జరిగినది అని వీటిని ప్రత్యేకంగా తీసుకోని నియోజకవర్గ అభివృద్ధికి ,ప్రజల ట్రాఫిక్ సమస్యల ఇబ్బందులను గట్టెకించే విధంగా కృషి చేయాలనీ ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు .

దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ని 4 కోట్ల రూపాయలతో పునరుద్దరణ పనులు చేపడుతున్నామని ,వెంటనే పనులు ప్రారంభమైనవి అని త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడుతామని, రింగ్ రోడ్డు నుండి కొండాపూర్ (శిల్ప లే ఔట్ )ఫ్లై ఓవర్ ను ఎస్ ఆర్ డి పి 2వ దశలో జూన్ 2024 లోగా పూర్తి చేస్తామని, కాజాగుడా మరియు విప్రో జంక్షన్ సెపరేట్ గ్రేడ్ ఫ్లై ఓవర్లను 263 మరియు 106 కోట్ల రూపాయలతో ఎస్ ఆర్ డి పి రెండవ దశలో చేపట్టి పూర్తి చేస్తామని,హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ హిల్ పార్క్ (వయా గంగారాం చెరువు ) వరకు లింక్ రోడ్డు ను పూర్తి చేస్తామని ,మరిన్ని లింక్ రోడ్లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని మంత్రి కేటీఆర్ తెలియచేసారు.

# రైతు బాంధవుడు సీఎం కేసీఆర్...

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..



**శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ అన్మగల్ రైతుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ రూ.19 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించిండటంతో రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేఖం చేశారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై పాలాభిషేకం చేసి అనంతరం నాగలి పట్టి దుక్కిదున్నారు. అనంతరం ట్రాక్టర్ నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ రైతుహితం కోసం ఎన్నికష్టాలు వచ్చినా ఇచ్చిన మాట ప్రకారం రూ.19 వేలకోట్ల పంట రుణాలు మాఫీ చేశారని ఆనందం వ్యక్తంచేశారు.రుణమాఫీ చేసి మరోసారి రైతు బాంధవుడు అనడానికి నిదర్శనం. రైతులలో నేలకోన్న సమస్యలపై అనుమానాలను నివృత్తి చేశారు. రైతులు ఎవరి పొలంలో వారు ఇష్టమైన పంట వేసుకొని వ్యవసాయం చేసుకోవచ్చు అని తెలిపారు. రైతుల కోసం కేసీఆర్ ఎన్నో రకాల పథకాలు ప్రవేశపెడుతున్నారని దీనితో రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు బోడ భిక్షపతి,భాస్కర్ సాగర్, స్కైలాబ్,రాకేశ్, మధు,ఇంద్రకరణ్ రెడ్డి, పలువురు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ తొర్రూర్ సేవా తరుణి ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ...

లయన్స్ తొర్రూర్ సేవ తరుణి అధ్యక్షురాలు వనిజ పల్లి శైలజ శ్రీనివాస్,




**శుభ తెలంగాణ :** సమాజంలో అవసరార్థులకు నిరుపేదలకు లైన్స్ క్లబ్లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని జోన్ చైర్ పర్సన్ డాక్టర్స్ నాగవాణి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షులు వజినపల్లి శైలజ గ ఆధ్వర్యంలో ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో గల ఊరటం గ్రామంలో వరద బాధితుల సహాయార్థంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది అని అన్నారు. ఈ సందర్బంగా క్లబ్ అధ్యక్షులు వజినపల్లి శైలజ మాట్లాడుతూ ఈ క్లబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాలు మహిళల్లో ఉన్న సేవా గుణాన్ని చాటి చెప్పేలా ఉన్నాయని ఎంతో మందికి ప్రయోజనం చేకూరేలా చేపడుతున్న సేవా కార్యక్రమాలు మనసుకు చాలా తృప్తి కలిగిస్తున్నాయనీ పేర్కొన్నారు గ్రామంలో వరద బాధితుల సహాయార్థంగా ఐదు క్వింటాళ్ల బియ్యం, 60 కేజీ పప్పు, ఉల్లిగడ్డలు, ఆలుగడ్డలు, ఆయిల్ ప్యాకెట్స్, పసుపు కారం, సాల్ట్ ప్యాకెట్స్, పేస్టులు ,100 సబ్బులు చీరలు, దుప్పట్లు, టవల్స్, ప్యాంటు షర్ట్స్, పిల్లల డ్రస్సులు మొదలగునవి అందించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి తొర్రూర్ లో దాతలు బోనగిరి శంకర్ , అన్వర్ ,వనమాల నాగేశ్వరరావు , గోపారపు నాగేశ్వరరావు, దారం కృష్ణ,సాయి నాల్ల వెంకన్న, వజినపల్లి శ్రీనివాస్ , ఉప్పల నాగేశ్వరరావు,సేవా తరుణి సభ్యులు వారి వంతుగా సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్ సి డాక్టర్ ఎస్ నాగమణి సెక్రటరీ శ్రీదేవి రెడ్డి, ట్రెజరర్ రజనీ , క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఆర్. శ్రీదేవి, లయన్ వజినపల్లి శ్రీనివాస్, వసుధా , గ్రామ సర్పంచ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సహాయం అందజేత



**శుభ తెలంగాణ :** మండలం లోని కంటాయపాలెం, టీక్యా తండాల గ్రామ పంచాయతీ పరిధిలో మరియు మున్సిపాలిటీ పరిధిలోని 13వ,వార్డు ఎర్ర సొమ్ముల తండా లలో వివిధ కారణాలతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ సానుభూతి పరులైనటువంటి యదులాపురం తులసమ్మ 70 సం, జాటోత్ విమల 50 సంవత్సరాలు, జాటోత్ పూల 55 సం"లు పరామర్శించి వారి పార్థివదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చిన

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు గారు వీరి వెంట తొర్రూర్ మండల జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి తొర్రూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్ మాజీ పిఎస్ చైర్మన్ నకరికంటి కొమరయ్య కౌన్సిలర్ గుగులోతు శంకర్ నాయకులు దొంగరి శంకర్ బిజ్జాల అనిల్ ,సాయి కృష్ణ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల తల్లీ బిడ్డలు క్షేమం

● ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ



**శుభ తెలంగాణ :** బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల తల్లీ బిడ్డలు హెల్తీగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం గ్రామపంచాయతీలో "బ్రెస్ట్ ఫీడింగ్" పై అవగాహన కల్పించారు. తల్లిపాలు తాగే శిశువుల్లో బ్రెయిన్ డెవెలప్మెంట్ కూడా ఆరోగ్యకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడపట్ల నర్సయ్య, అంగన్వాడి టీచర్లు ఉపేంద్ర, జయప్రద, వెంకటమ్మ, భద్రమ్మ, ఆశా సుజాత, గర్భిణీలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం గ్రామపంచాయతీ కార్మికులు వంట వార్పు

● 30 రోజులైనా స్పందించని ప్రభుత్వం



**శుభ తెలంగాణ :**మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె 30వ రోజుకి చేరుకుంది. బయ్యారంలో శుక్రవారం ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారిపై వినుత్నంగా వంట- వార్పు చేస్తూ నిరసన తెలిపారు.సమ్మె మొదలుపెట్టి 30 రోజులు అవుతున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించట్లేదని కరోనా కష్టకాలంలో మమ్మల్ని దేవుళ్ళు అని చెప్పినవారు ఈరోజు దయ్యాల లాగా కనబడుతున్నామని ఇప్పటికైనా మా కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం స్పందించకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు కారోబార్, బిల్ కలెక్టర్, ఎలక్ట్రీషియన్ వాటర్ మాన్ తదితరుల సమస్యలను పరిష్కరించాలని జి ఓ 51 ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వారికి స్పెషల్ స్టేటస్ కల్పించి రోజుకు ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని నెలకు కనీస వేతనం 19వేల రూపాయలు ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ కార్మికుడికి ఉద్యోగ భీమ కల్పించాలని, ఉద్యోగంలో మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని శ్రమకు తగిన వేతనం లేకుండా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మిక సిబ్బందికి తగిన వేతనం గౌరవం కల్పించాలి. గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆదిశేషులు,లతీఫ్ స్వామి ,శ్రీనివాసరెడ్డి, ఐలయ్య, అశోక్, సైదులు, వెంకన్న,మల్లేశం చంద్రకళ,పోట్టయ్య, బాబు, తదితర గ్రామపంచాయతీ సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన - డా"మురళి నాయక్

ఆర్థిక సహాయం అందచేత.-



**శుభ తెలంగాణ :**ఇనుగుర్తి మండలం, మీట్యా తండా గ్రామానికి చెందిన కీ!!శే!! గుగులోత్ శంకర్ నాయక్ గారు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి,ఆర్థిక సాయం చేసి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థానిక నాయకులు డా"మురళి నాయక్...

వారి తో పాటు మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,ఇనుగుర్తి గ్రామ నాయకులు కొట్టం మహేందర్ రెడ్డి,మలిశెట్టి శ్యామ్,కోమటిపల్లి ఎంపీటీసీ స్వామి,గంజి రామ్ రెడ్డి,అయ్యగారి పల్లి గ్రామ ఉప సర్పంచ్ మద్దికుంట్ల వెంకన్న, బానోత్ సూర్య నాయక్,కాటం రామ్ రెడ్డి,మహంకాళి యాకన్న,కాలేరు శివాజీ,కాలేరు రాజు,మహంకాళి రాము,అనుమండ్ల జగన్,,గ్రామ వార్డ్ మెంబర్ పరిపాటి రాజేందర్ రెడ్డి,మీట్యా తండా గ్రామ పార్టీ అధ్యక్షులు వర్ఘ్య నాయక్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జి.వెంకటేష్, యూత్ నాయకులు గంజి సంతోష్ రెడ్డి,కొట్టం చరణ్ రెడ్డి,నాగేల్లి సుదీర్,గండు అజయ్,తదితరులు పాల్గొన్నారు...

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com